## స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.18-04-2016 సోమవారము సాయంత్రం గం.04.00లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 12-04-2016.

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎజెండా

1/1 - ది.19-03-2016న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/2 - విజయవాడ పశ్చిమ నియోజక వర్గ ఎమ్.ఎల్.ఏ. గారైన శ్రీ జలీల్ ఖాన్ గారు లేఖ నందు రమణయ్య కూల్ డ్రింక్ షాపు జంక్షన్ నుండి కెనాల్ రోడ్డు వరకు సి.సి. రోడ్డు వెయ్యవలసినదిగా కోరియున్నారు.

సదరు గౌరవనీయులైన ఎమ్.ఎల్.ఏ. గారి అభ్యర్థన మేరకు 39వ డివిజను నందు గల రమణయ్య కూల్ డ్రింక్ షాపు జంక్షన్ నుండి కెనాల్ రోడ్డు వరకు సిమెంట్ రోడ్డు వేయుటకు రూ.46.33 లక్షలుగా అంచనా వెయ్యడం జరిగినది. సదరు అంచనా విలువ రూ.46.33 లక్షలు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు స్థాయీ సంఘం వారికి ఆమోదము కొరకు, స్థాయీ సంఘం వారి ముందుంచడమైనది.

(Rc.E6-103253/16)

(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.440, తేది: 19-3-2016 నందు వాయిదా వేయడమైనది)

3/3 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 33వ వార్డు నందు అసెస్మెంటు నెం.40530A/13 (Old) 635928 (New) గల ఆస్థిదారులైన (Andhra Loyola College Alumni Association) వారిచే నిర్వహించబడుచున్న ALCAA School (EM) ను విజయవాడ నగర పరిధిలో డ్రాప్ ఔట్స్ కొరకు ఆంధ్రా లయోల కళాశాల పూర్వ విద్యార్థుల సేవా సంఘం ద్వారా సదరు కళాశాల పూర్వ విద్యార్థుల విరాళముతో లాభాపేక్షలేని విధముగా నిర్వహించుచున్నందున ప్రభుత్వం వారి ఉత్తర్వుల ప్రకారం వారి పాఠశాలకు ఛారిటబుల్ ట్రస్ట్ హోదాలో ఆస్థి పన్ను మినహాయించవలసినదిగా కోరుచూ అర్జీ దాఖలు చేసియున్నారు.

సదరు అర్జీపై విచారణ జరుపగా సదరు అసెస్మెంటు గల ఆస్థి నందు దైవ సంబంధిత మరియు సామాజిక సేవా కార్యక్రమములు నిర్వహించుచున్నట్లు తేలినది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే జారీ చేయబడిన విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన హైదరాబాద్ నగరపాలక సంస్థ చట్టము 1955లోని సెక్షన్ 202(b) అనుసరించి సామాజిక సేవా కార్యక్రమములు నిర్వహించు స్వచ్ఛంద సేవా సంస్థలు ఏర్పాటు చేయబడిన భవనములకు ఆస్థి పన్ను నుండి జనరల్ టాక్స్ మినహాయించుటకుగాను ఉత్తర్వులలో పేర్కొనియున్నారు.

కావున సదరు ఆస్థి పన్ను అసెస్మెంటు నెం.40530A/13 (Old) 635928 (New) గల ఆస్థిదారులైన (Andhra Loyola College Alumni Association) వారిచే నిర్వహించబడుచున్న ALCAA School (EM) ఆస్థికి ది.1-4-2011 అర్ధ సం. నుండి హౌస్ పన్ను రూ.18,400/-ల నుండి జనరల్ టాక్స్ రూ.8,007/-లు మినహాయింపు

యిచ్చుటకు ఆఫీసు వారి సూచనను స్థాయీ సంఘం వారి ఆమోదం కొరకు గత సమావేశము నందు ప్రవేశపెట్టగా స్థాయీ సంఘము తీర్మానము నెం.11/383, తేది: 25-02-2016 నందు రిమార్కులతో తదుపరి సమావేశమునందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది.

అందుపై ది.8-3-2016వ తేదీన సంబంధిత అసిస్టెంట్ కమీషనరు-III గారు మరియు నలుగురు స్థాయీ సంఘ సభ్యులతో కూడిన బృందము సదరు ALCAA School (EM) ను సందర్శించి అక్కడ షుమారు 120 మంది డ్రాప్ అవుట్ విద్యార్థులకు 1 నుండి 5వ తరగతి వరకు ఉచితముగా ఇంగ్లీషులో విద్యాబోధన జరుగుచున్న విషయము మరియు సదరు పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు ఆంధ్రా లయోల కళాశాల పూర్వ విద్యార్థులు చేయు ఆర్థిక సహాయం ద్వారా తక్కువ జీతభత్యాలు చెల్లించుచున్న విషయములను నిర్ధారించుకొనుట జరిగినది.

కావున అర్జీదారులైన ALCAA School (EM) వారికి జనరల్ పన్ను రూ.8,007/- లు ఆస్థి పన్ను నుండి మినహాయింపును యిచ్చుటకుగాను స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.A12-160914/2011)

4/4 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో సి.కె.రెడ్డి రోడ్డు నందు ప్రభాస్ కాలేజి జంక్షన్ నుండి బుడమేరు బ్రిడ్జి జంక్షన్ వరకు సెంటర్ డివైడర్ నిర్మాణపు పనిని చేపట్టుట జరిగినది. ప్రస్తుతము సి.కె.రెడ్డి రోడ్డు నందు ప్రభాస్ కాలేజి జంక్షన్ నుండి బుడమేరు బ్రిడ్జి వరకు రోడ్డుకు అంచున విద్యుత్ దీప స్థంభములు ఉన్నవి. సెంటర్ డివైడర్‌ను నూతనముగా నిర్మాణము చేయుచున్నందున సెంటర్ డివైడర్ లైటింగ్ పోల్స్ ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఉన్నది.

కావున, పైన ఉదహరించిన ప్రాంతమునకు సెంటర్ డివైడర్ నూతన లైటింగ్ పోల్స్ రమారమి 35 నెంబర్లు కేబుల్స్, బ్రాకెట్లు, సర్వీసు మీటరు బాక్సులు, ట్రాన్స్‌కో వారికి చెల్లించవలసిన రుసుములు కలిపి ఏర్పాటు చేయుటకుగాను అంచనా రూపొందించడమైనది. అంచనా విలువ రూ.23,80,000/-లకు తయారు చేయడమైనది. ఈ యొక్క పోల్స్‌నకు LED వీధి దీపములు EESL వారిచే సరఫరా చేయబడును.

కావున, సదరు పనిని చేపట్టుటకు అంచనా మొత్తము రూ.23,80,000/- లు స్థాయీ సంఘం వారి ఆమోదం కోరుతూ సమర్పించడమైనది.

(Rc.E3-118846/2016)

5/5 - విజయవాడ నగరపాలక సంస్థ, డివిజన్ నెం.57 లో ప్రకాష్ నగర్ చేపల మార్కెట్ నందలి చేపల విక్రయ ఫ్లాట్ ఫారాలు 32, చేపలు శుభ్రపరచు 10 ఫ్లాట్ ఫారాలను లాటరీ పద్ధతిలో చేపల విక్రయదారులకు ఒక్కొక్క ఫ్లాట్ ఫారమునకు నెలకు అద్దె రూ.500 మరియు 6 నెలల అద్దెను సెక్యూరిటీ డిపాజిట్‌గా చెల్లించిన తదుపరి Rc.N3-108570/2014, ది.16-02-2015 ఉత్తర్వుల ద్వారా ఒక సంవత్సరమునకు అనగా ది.18-02-2015 నుండి ది.17-02-2016 వరకు లీజుకు కేటాయించటమైనది. సదరు ఆఫీసు వారు తీసుకున్న చర్యను స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.303, ది.13-03-2015 ద్వారా స్థాయీ సంఘము వారు ధృవపరచినారు.

విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ప్రకాష్ నగర్ చేపల మార్కెట్ నందలి చేపల విక్రయ ఫ్లాట్ ఫారములు 25, చేపలు శుభ్రపరచు ఫ్లాట్ ఫారాలు 10, వెరశి 35 ఫ్లాట్ ఫారముల (జాబితా జతపరచడమైనది) కు ఒక్కొక్క ఫ్లాట్ ఫారమునకు ప్రస్తుతము ఉన్న నెలకు అద్దె రూ.500 లపై 33 1/3% పెంచి, మూడు సంవత్సరములు అనగా ది.18-02-2016

నుండి ది.17-02-2019 వరకు లీజుకాలమును పొడిగించవచ్చును. సదరు లీజుదారులు అమలులో ఉన్న రేట్ల ప్రకారము సర్వీస్ టాక్సును అద్దెతో కలిపి ప్రతి నెల 5వ తారీఖులోపు చెల్లించవలసియున్నది. అట్లు చెల్లించని యెడల, అద్దెపై అపరాధ రుసుమును నెలకు 2.50% చొప్పున చెల్లించవలసియున్నది.

ప్రకాష్ నగర్ చేపల మార్కెట్ నందలి చేపల విక్రయ ఫ్లాట్ ఫారములు 25, చేపలు శుభ్రపరచు ఫ్లాట్ ఫారాలు 10, వెరశి 35 ఫ్లాట్ ఫారములు, ఒక్కొక్క ఫ్లాట్ ఫారమునకు అద్దె నెలకు రూ.500 లుపై 33 1/3% పెంచి రూ.667/-లు వసూలు చేయుటకు, లీజుకాలము మూడు సంవత్సరములు పొడిగించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.N3-108570/2014)

6/6 - విజయవాడ నగరపాలక సంస్థ, డివిజన్ నెం.20లో గల శ్రీ కృష్ణదేవరాయ షాపింగ్ కాంప్లెక్స్ నందు రెండవ అంతస్థులో ఖాళీ షాపు నెం.SF21నకు ది.11-02-2016న గల టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును ది.16-02-2016న సాక్షి సిటీ ఎడిషన్ నందు ప్రకటన యివ్వడమైనది. సదరు ప్రకటన ప్రకారము ది.24-02-2016న టెండరు-కం-బహిరంగ వేలమును నిర్వహించడమైనది. సదరు వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలియజేయబడినవి.

**<u>శ్రీ కృష్ణదేవరాయ షాపింగ్ కాంప్లెక్స్ (కాంప్లెక్సు నెం.30) :</u>**

| షాపు నెం. | షాపు విస్తీర్ణము చ.అ. లలో | నెలసరి అద్దె రూ. | టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్‌విల్ రూ. | సీల్డు టెండరులో ఆఫరు చేసిన గుడ్‌విల్ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫరు చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. |
|---|---|---|---|---|---|---|---|
| **SF21** | **131.25** | **2,588** | బంకురు రాఘవేంద్ర | **31,056** | **42,000** | **88,000** | **7,764** |
| SF21 | 131.25 | 2,588 | సిరిపురపు ప్రభుతేజ | 31,056 | 51,056 | 86,000 | 7,764 |
| SF21 | 131.25 | 2,588 | గుజ్జుల నాగిరెడ్డి | 31,056 | 35,109 | 39,000 | 7,764 |
| SF21 | 131.25 | 2,588 | కంపాని ప్రభాకరరావు | 31,056 | 34,000 | -- | 7,764 |
| SF21 | 131.25 | 2,588 | తలకొల శ్రీనివాసరావు | 31,056 | 36,000 | 47,000 | 7,764 |

పై పట్టిక నందు షాపు నెం.SF21 నకు నిర్వహించబడిన టెండరు కం బహిరంగ వేలము నందు 5 టెండర్లు దాఖలు అయినవి. సదరు టెండరు నందు **శ్రీ బంకురు రాఘవేంద్ర గారు** బహిరంగ వేలములో హెచ్చు మొత్తము గుడ్ విల్ అనగా **రూ.88,000/-లు** ఆఫరు చేసియున్నారు. 6 నెలల అద్దెను సెక్యూరిటీ డిపాజిట్‌గా తీసుకొని, సదరు షాపునకు నెలకు రూ.2,588/-లు అద్దె, అమలులో ఉన్న రేట్ల ప్రకారము సర్వీస్ టాక్సుతో కలిపి చెల్లించు పద్ధతిపై మరియు టెండరుదారుడు ఆఫరు చేసిన మొత్తములో రూ.45,530/-లు చెల్లించినందున, యింకనూ చెల్లించవలసిన రూ.42,470/-లను చెల్లించిన తదుపరి బంకురు రాఘవేంద్ర గారికి 3 సంవత్సరములకు లీజు కేటాయించవచ్చును.

శ్రీ కృష్ణదేవరాయ షాపింగ్ కాంప్లెక్స్ నందు రెండవ అంతస్థులో షాపు నెం.SF21 నకు ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్‌విల్‌నకు హెచ్చు మొత్తము ఆఫరు చేసిన బంకురు రాఘవేంద్ర గారి టెండరును ఆమోదించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N3-113732 /2011)

7/7 - విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న 10 మంది ఫుల్‌టైమ్ కంటింజెంట్ వర్కర్లకు లేబరు డిపార్టుమెంటు వారు నిర్దేశించిన విధముగా కనీస వేతనము వర్తింపు చేయవలసినదిగా జి.ఓ.ఆర్.టి. నెం.1341, తేది:30-08-2013న ఉత్తర్వులు జారీ చేసినారు. సదరు ఉత్తర్వుల ననుసరించి 10 మంది కంటింజెంట్ వర్కర్లకు కలెక్టరు మరియు ఛైర్మన్, డిస్ట్రిక్టు వేజెస్ కమిటీ, కృష్ణా జిల్లా వారి ఉత్తర్వులు A/1130/2014, dt:04-08-2014ల నందు 2014-15 సంవత్సరమునకుగాను అన్-స్కిల్డ్ వర్కర్లకు నిర్దేశించిన విధముగా రోజుకి రూ.303/-లు చెల్లించుట జరుగుచున్నది.

2015-16 సంవత్సరమునకుగాను ఎన్.ఎమ్.ఆర్‌లకు చెల్లించవలసిన వేతనములను నిర్దేశిస్తూ కలెక్టరు మరియు ఛైర్మన్, డిస్ట్రిక్టు వేజెస్ కమిటీ, కృష్ణా జిల్లా వారు జారీచేసిన ఉత్తర్వులు ఆర్‌సి.నెం.A/2035/2015, dt:21-11-2015 ప్రకారము అన్-స్కిల్డు వర్కర్లకు రోజుకు రూ.350/-లు ది.01-11-2015 నుండి చెల్లించవలసియున్నది.

కావున విజయవాడ నగరపాలక సంస్థలోని 10 మంది ఫుల్‌టైమ్ కంటింజెంట్ వర్కర్లలో ఒకరైన శ్రీ టి.వెంకటేశ్వరరావు గారు మరణించినందున ప్రస్తుతము పనిచేయుచున్న 9 మంది ఫుల్‌టైమ్ కంటింజెంట్ అన్-స్కిల్డ్ వర్కర్లకు నిర్దేశించిన వేతనములు ప్రకారము ఒక్కొక్కరికి రోజుకి రూ.350/-లు చొప్పున ది.01-11-2015 నుండి చెల్లించుటకుగాను అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్‌సి.సి6-144528/11)

8/8 - విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-I ఇంజనీరింగ్ విభాగము నీటి సరఫరా హెడ్ వాటర్ వర్క్సు నందు 16 యం.జి.డి ప్లాంటు నిర్వహణ మరియు బూస్టర్స్ నిర్వహణకు అవసరమైన శాశ్వత సిబ్బంది సరిపడా లేనందున క్రింద తెలియచేయబడిన కాంట్రాక్టు లేబరు అవసరమై యున్నారు.

| | | | | |
|---|---|---|---|---|
| హెడ్ వాటర్ వర్క్సు (16 యం.జి.డి ప్లాంటు) | -- | స్కిల్డ్ లేబరు | - | 11 Nos. |
| ,, | | అన్-స్కిల్డ్ లేబరు | - | 16 Nos. |
| | | మొత్తము | = | 27 Nos. |

ప్రస్తుతము ఉన్న కాంట్రాక్టు లేబరు సప్లై అగ్రిమెంటు ది.29-2-2016వ తేదీతో ముగిసినందున, ది.1-4-2016వ తేదీ నుండి 31-3-2017వ తేదీ వరకు అనగా ఒక సంవత్సర కాలమునకు (12 నెలలు) గాను 27 మంది కాంట్రాక్టు లేబర్ హెడ్ వాటర్ వర్క్సు నందు 16 యం.జి.డి ప్లాంటు మరియు బూస్టర్ పంపుల నిర్వహణ నిమిత్తము సప్లయి చేయుటకు తయారు చేసిన అంచనా ఖర్చు రూ.47,81,000/-లకు పరిపాలన మంజూరు చేయుటకు స్కిల్డ్ ధర SOR 2015-16 vide Page No.6 మరియు అన్-స్కిల్డ్ ధర MA&UD (G1) Dept., G.O.Ms. No.224, dt.13-10-2015 ప్రకారం సదరు వ్యయమును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ బడ్జెట్ 2016-17 నుండి

చెల్లించుటకు మరియు టెండర్లు పిలుచుటకు అనుమతులు కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.E6-117560/2016)

9/9 - విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-I ఇంజనీరింగ్ విభాగము నీటి సరఫరా హెడ్ వాటర్ వర్క్సు నందు 5 యం.జీ.డి మరియు 8 యం.జీ.డి ప్లాంట్స్ నిర్వహణ మరియు బూస్టర్స్ నిర్వహణకు అవసరమైన శాశ్వత సిబ్బంది సరిపడా లేనందున క్రింద తెలియచేయబడిన కాంట్రాక్టు లేబరు అవసరమై యున్నారు.

| | | | | |
|---|---|---|---|---|
| హెడ్ వాటర్ వర్క్సు (5 యం.జీ.డి మరియు 8 ప్లాంట్స్) | -- | స్కిల్డ్ లేబరు | - | 8 Nos. |
| ,, | | అన్-స్కిల్డ్ లేబరు | - | 15 Nos. |
| | | మొత్తము | = | 23 Nos. |

ప్రస్తుతము ఉన్న కాంట్రాక్టు లేబరు సప్లై అగ్రిమెంటు ది.29-2-2016వ తేదీతో ముగిసినందున, ది.1-4-2016వ తేదీ నుండి ది.31-3-2017వ తేదీ వరకు అనగా ఒక సంవత్సర కాలమునకు (12 నెలలు) గాను 23 మంది కాంట్రాక్టు లేబర్ హెడ్ వాటర్ వర్క్సు నందు 5 యం.జీ.డి మరియు 8 యం.జీ.డి ప్లాంట్స్ మరియు బూస్టర్ పంపులు నిర్వహణ నిమిత్తము సప్లయి చేయుటకు తయారు చేసిన అంచనా ఖర్చు రూ.40,03,000/- లకు పరిపాలన మంజూరు చేయుటకు స్కిల్డ్ ధర SOR 2015-16 vide Page No.6 మరియు అన్ స్కిల్డ్ ధర MA&UD (G1) Dept., G.O.Ms.No.224, dt.13-10-2015 ప్రకారం సదరు వ్యయమును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ బడ్జెట్ 2016-17 నుండి చెల్లించుటకు మరియు టెండర్లు పిలుచుటకు అనుమతులు కోరతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.E6-117559/2016)

10/10 - విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-I ఇంజనీరింగ్ విభాగము నీటి సరఫరా హెడ్ వాటర్ వర్క్సు నందు 11 యం.జీ.డి ప్లాంట్ నిర్వహణ మరియు బూస్టర్స్, హెడ్ వాటర్ వర్క్సు నందు డ్రైనేజి పంపింగ్ స్టేషన్ మరియు త్రాగునీటి నాణ్యతను పరిశీలించుటకు అవసరమైన శాశ్వత సిబ్బంది సరిపడా లేనందున క్రింద తెలియచేయబడిన కాంట్రాక్టు లేబరు అవసరమై యున్నారు.

| | | | | |
|---|---|---|---|---|
| హెడ్ వాటర్ వర్క్సు (11 యం.జీ.డి ప్లాంట్) | -- | స్కిల్డ్ లేబరు (ల్యాబ్ టెక్నీషియన్) | - | 1 No. |
| ,, | | స్కిల్డ్ లేబరు (ITI) | - | 7 Nos. |
| ,, | | అన్-స్కిల్డ్ లేబరు | - | 13 Nos. |
| | | మొత్తము | = | 21 Nos. |

ప్రస్తుతము ఉన్న కాంట్రాక్టు లేబరు సప్లై అగ్రిమెంటు ది.29-2-2016వ తేదీతో ముగిసినందున, ది.1-4-2016వ తేదీ నుండి ది.31-3-2017వ తేదీ వరకు అనగా ఒక సంవత్సర కాలమునకు (12 నెలలు) గాను 21 మంది కాంట్రాక్టు లేబర్ హెడ్ వాటర్ వర్క్సు నందు 11 యం.జీ.డి ప్లాంట్ నిర్వహణ మరియు బూస్టర్ పంపుల నిర్వహణ నిమిత్తము సప్లయి చేయుటకు తయారు చేసిన అంచనా ఖర్చు రూ.36,97,000/-లకు పరిపాలన

మంజూరు చేయుటకు స్కిల్డ్ ధర SOR 2015-16 vide Page No.6 మరియు అన్-స్కిల్డ్ ధర MA&UD (G1) Dept., G.O.Ms.No.224, dt.13-10-2015 ప్రకారం సదరు వ్యయమును విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ బడ్జెట్ 2016-17 నుండి చెల్లించుటకు మరియు టెండర్లు పిలుచుటకు అనుమతులు కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.E6-117558/2016)

11/11- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-I ఇంజనీరింగ్ విభాగములో AE-II వాటర్ సప్లై మరియు యు.జి.డి పరిధిలో గల 7 రిజర్వాయర్లు, 6 పంపింగ్ బూస్టర్లు నిర్వహణ మరియు 8 ఎలక్షన్ డివిజన్ పరిధిలోని మంచినీటి పైపులైన్లు లీకేజీల మరమ్మత్తులు మరియు నీటి సరఫరా నెట్‌వర్కు నిర్వహణకు అవసరమైన శాశ్వత సిబ్బంది లేనందున క్రింద తెలియచేయబడిన కాంట్రాక్టు లేబరుతో వాటర్ సప్లై నిర్వహించబడుచున్నది.

| | | | | |
|---|---|---|---|---|
| AE-II వాటర్ సప్లై | -- | అన్ స్కిల్డ్ లేబరు | - | 23 |
| | | మొత్తము = | | 23 |

ప్రస్తుతము ఉన్న కాంట్రాక్టు లేబరు సప్లై అగ్రిమెంటు ది.31-3-2016వ తేదీతో ముగియుచున్నది. కావున కాంట్రాక్టు లేబరు మొత్తము 23 మందిని ది.1-4-2016వ తేదీ నుండి ది.31-3-2017వ తేదీ వరకు అనగా 12 నెలలకు మాన్ పవర్ సప్లయర్స్ నుండి టెండర్ పద్ధతి ద్వారా తీసుకొనుటకు మరియు వారి జీత భత్యములకు అగు అంచనా ఖర్చు రూ.35,94,000/- లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు సదరు వ్యయమునకు విజయవాడ నగరపాలక సంస్థ 2016-17 బడ్జెట్ నందు వాటరు సప్లై నిర్వహణకు కేటాయించిన నిధులు రూ.3.50 కోట్ల నుండి చెల్లించుటకు మరియు టెండర్లు పిలుచుటకు అనుమతులు కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.E6-117564/2016)

12/12 - విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-I ఇంజనీరింగ్ విభాగములో AE-I వాటర్ సప్లై వారి పరిధిలోని మంచినీటి పైపు లైన్లు లీకేజీల మరమ్మత్తులు మరియు నీటి సరఫరా నెట్‌వర్కు నిర్వహణకు అవసరమైన శాశ్వత సిబ్బంది లేనందున క్రింద తెలియచేయబడిన కాంట్రాక్టు లేబరుతో వాటర్ సప్లై నిర్వహించబడుచున్నది.

| | | | | |
|---|---|---|---|---|
| AE-I వాటర్ సప్లై | -- | అన్ స్కిల్డ్ లేబరు | - | 17 |
| | | మొత్తము = | | 17 |

ప్రస్తుతము ఉన్న కాంట్రాక్టు లేబరు సప్లై అగ్రిమెంటు ది.31-3-2016వ తేదీతో ముగియుచున్నది. కావున కాంట్రాక్టు లేబరు మొత్తము 17 మందిని ది.1-4-2016వ తేదీ నుండి ది.31-3-2017వ తేదీ వరకు అనగా 12 నెలలకు మాన్ పవర్ సప్లయర్స్ వారి నుండి టెండర్ పద్ధతి ద్వారా తీసుకొనుటకు మరియు వారి జీత భత్యములకు అగు అంచనా ఖర్చు రూ.26,56,000/- లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు సదరు వ్యయమును విజయవాడ నగరపాలక సంస్థ 2016-17 బడ్జెట్ నందు వాటరు సప్లై నిర్వహణకు కేటాయించిన నిధులు రూ.3.50 కోట్ల నుండి చెల్లించుటకు మరియు టెండర్లు పిలుచుటకు అనుమతులు కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.E6-117562/2016)

13/13- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-I ఇంజనీరింగ్ విభాగములో AE-I వాటర్ సప్లై యు.జి.డి పంపింగ్ హౌస్ పరిధిలో గల 12 రిజర్వాయర్లు, 6 పంపింగ్ బూస్టర్ల నిర్వహణ మరియు 8 ఎలక్షన్ డివిజన్ నీటి సరఫరా నెట్‌వర్క్ నిర్వహణకు అవసరమైన శాశ్వత సిబ్బంది లేనందున క్రింద తెలియచేయబడిన కాంట్రాక్టు లేబరుతో వాటర్ సప్లై నిర్వహించబడుచున్నది.

| | | | | |
|---|---|---|---|---|
| AE-I వాటర్ సప్లై | -- | స్కిల్డ్ లేబరు | - | 5 |
| | | అన్ స్కిల్డ్ లేబరు | - | 22 |
| | | మొత్తము = | | 27 |

ప్రస్తుతము ఉన్న కాంట్రాక్టు లేబరు సప్లై అగ్రిమెంటు ది.31-3-2016వ తేదీతో ముగియుచున్నది. కావున కాంట్రాక్టు లేబరు మొత్తము 27 మందిని ది.1-4-2016వ తేదీ నుండి ది.31-3-2017వ తేదీ వరకు అనగా 12 నెలలకు మాన్ పవర్ సప్లయర్స్ వారి నుండి టెండర్ పద్ధతి ద్వారా తీసుకొనుటకు మరియు వారి జీత భత్యములకు అగు అంచనా ఖర్చు రూ.34,38,000/-లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు సదరు వ్యయమును విజయవాడ నగరపాలక సంస్థ 2016-17 బడ్జెట్ నందు వాటరు సప్లై నిర్వహణకు కేటాయించిన నిధులు రూ.3.50 కోట్ల నుండి చెల్లించుటకు మరియు టెండర్లు పిలుచుటకు అనుమతులు కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.E6-117563/2016)

14/14 - విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-I ఇంజనీరింగ్ విభాగములో AE-II వాటర్ సప్లై మరియు యు.జి.డి పరిధిలో గల 7 రిజర్వాయర్లు, 6 పంపింగ్ బూస్టర్లు నిర్వహణ మరియు 8 ఎలక్షన్ డివిజన్ పరిధిలోని మంచినీటి పైపు లైన్లు లీకేజీల మరమ్మత్తులు మరియు నీటి సరఫరా నెట్‌వర్క్ నిర్వహణకు అవసరమైన శాశ్వత సిబ్బంది లేనందున క్రింద తెలియచేయబడిన కాంట్రాక్టు లేబరుతో వాటర్ సప్లై నిర్వహించబడుచున్నది.

| | | | | |
|---|---|---|---|---|
| AE-II వాటర్ సప్లై | -- | స్కిల్డ్ లేబరు | - | 3 |
| | | అన్-స్కిల్డ్ లేబరు | - | 9 |
| | | మొత్తము = | | 12 |

ప్రస్తుతము ఉన్న కాంట్రాక్టు లేబరు సప్లై అగ్రిమెంటు ది.31-3-2016వ తేదీతో ముగియుచున్నది. కావున కాంట్రాక్టు లేబరు మొత్తము 12 మందిని ది.1-4-2016వ తేదీ నుండి ది.31-3-2017వ తేదీ వరకు అనగా 12 నెలలకు మాన్ పవర్ సప్లయర్స్ నుండి టెండర్ పద్ధతి ద్వారా తీసుకొనుటకు మరియు వారి జీత భత్యములకు అగు అంచనా ఖర్చు రూ.20,48,000/-లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు సదరు వ్యయమును విజయవాడ నగరపాలక సంస్థ 2016-17 బడ్జెట్ నందు వాటరు సప్లై నిర్వహణకు కేటాయించిన నిధులు రూ.3.50 కోట్ల నుండి చెల్లించుటకు మరియు టెండర్లు పిలుచుటకు అనుమతులు కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.E6-117566/2016)

15/15- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో స్కూల్స్, పార్కులు, మునిసిపల్ కాంప్లెక్సులు, మునిసిపల్ ఆఫీసు బిల్డింగ్స్, హెల్త్ సెంటర్స్, స్టేడియమ్‌లు, జక్కంపూడి హౌసింగ్ కాలనీ మొదలగు వాటి యందు ఎలక్ట్రికల్ నిర్వహణ కొరకు మరియు వీధి దీపముల నిర్వహణ పని తీరును పరిశీలించుటకు 16 మంది కాంట్రాక్టు స్కిల్డ్ ఎలక్ట్రీషియన్స్ వినియోగించుట

జరుగుచున్నది. ప్రస్తుతం టెండర్ కాల పరిమితి ది.31-3-2016తో ముగియుచున్నది. వీరిని కొనసాగించుటకు ది.1-4-2016 నుండి ది.31-3-2017 వరకు అనగా ఒక సంవత్సర కాలమునకు వేతనము ఈ క్రింది విధముగా చెల్లించుటకు అంచనాలు రూపొందించడమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | పీరియడ్ మరియు రోజులు | దినమునకు నిర్ణయించబడిన వేతనం | మొత్తం |
|---|---|---|---|---|
| 1 | కాంట్రాక్టు స్కిల్డ్ ఎలక్ట్రీషియన్స్ | ది.1-4-2016 నుండి 31-3-2017 వరకు 5840 రోజులు (16x365=5840) | 480 (5840x480)<br>EPF Share 13.61%<br>ESI Share 4.75%<br>ప్రొవిజన్<br>మొత్తం = | 28,03,200-00<br>3,74,508-00<br>1,33,152-00<br>9,140-00<br>**రూ.33,20,000-00** |
| (అక్షరాలా ముప్పై మూడు లక్షల ఇరవై వేలు మాత్రమే) | | | | |

కావున పైన పేర్కొనబడిన విధంగా ది.1-4-2016 నుండి ది.31-3-2017 వరకు 16 మంది కాంట్రాక్టు స్కిల్డ్ ఎలక్ట్రీషియన్స్ వేతనాల కొరకు అంచనాలు తయారు చేయగా షుమారు రూ.33.20 లక్షలు వ్యయం అగును. ఈ మొత్తమును నగరపాలక సంస్థ సాధారణ బడ్జెట్ 2016-17 కాంట్రాక్టు లేబర్ పద్దు నుండి పొందుటకు, టెండర్లు పిలిచి వినియోగించుటకు స్థాయీ సంఘం వారి ఆమోదం కొరకు ముందుంచడమైనది.
(Rc.E3-115633/2016)

16/16- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో రిపీటర్ స్టేషన్ నందు వైర్ లెస్ కమ్యూనికేషన్ సిస్టమ్ నిర్వహణ, తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు సౌండు సిస్టమ్ & ఎలక్ట్రికల్ నిర్వహణ మరియు మెయిన్ ఆఫీసు జనరేటర్ రూమ్ నిర్వహణ నిమిత్తం 9 మంది కాంట్రాక్టు స్కిల్డ్ ఎలక్ట్రీషియన్స్ వినియోగించుట జరుగుచున్నది. ప్రస్తుతం టెండర్ కాల పరిమితి ది.31-3-2016తో ముగియును, వీరిని ది.1-10-2015 నుండి ది.31-3-2016 వరకు అనగా 6 నెలల కాలమునకు టెండర్లు పిలిచి, వేతనములు నెలవారీగా కమీషనరు వారి అనుమతి ద్వారా చెల్లించుట జరుగుచున్నది. వేతన వివరములు పట్టికలో పొందుపరచడమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | పీరియడ్ మరియు రోజులు | దినమునకు నిర్ణయించబడిన వేతనం | మొత్తం |
|---|---|---|---|---|
| 1 | కాంట్రాక్టు స్కిల్డ్ ఎలక్ట్రీషియన్స్ | ది.1-10-2015 నుండి 31-3-2016 వరకు 1647 రోజులు (9x183=1647) | 385 (1647x385)<br>EPF Share 13.61%<br>ESI Share 4.75%<br>ప్రొవిజన్<br>మొత్తం = | 6,34,095-00<br>86,300-00<br>30,120-00<br>9,485-00<br>**రూ.7,60,000-00** |
| (అక్షరాలా ఏడు లక్షల అరవై వేలు మాత్రమే) | | | | |

నెలవారీ వేతన బిల్లులు సమర్పించునపుడు, ఆడిట్ విభాగం వారు స్థాయీ సంఘం మంజూరు కావలసియున్నదని ఆడిట్ రిమార్కులు వేయుచున్నారు. కావున పైన పేర్కొనబడిన విధంగా ది.1-10-2015 నుండి ది.31-3-2016 వరకు 9 మంది కాంట్రాక్టు స్కిల్డ్ ఎలక్ట్రీషియన్స్ వేతనాలు ఆడిట్ రిమార్కులతో స్థాయీ సంఘం అనుమతికి లోబడి చెల్లింపులు జరిగినా, ప్రస్తుత కాల పరిమితి మార్చి-2016తో ముగియుచున్నది. కాంట్రాక్టు వేతనం సర్వీసు నిర్వహణ మొత్తం వ్యయం రూ.7,60,000/- కమీషనర్ వారి ద్వారా మంజూరు పొందబడినది. E.O.A వారి ఆడిట్ రిమార్కుల యందు, స్థాయీ సంఘం అనుమతి

అవసరమని తెలియజేయుచున్నారు. అందుపై కమీషనరుగారు తీసుకున్నటువంటి చర్యను ర్యాటిఫై చేయుటకు స్థాయీ సంఘం వారి ఆమోదం కొరకు సమర్పించడమైనది.
(Rc.E3-144094/2015)

17/17- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో రిపీటర్ స్టేషన్ నందు వైర్‌లెస్ కమ్యూనికేషన్ సిస్టమ్ నిర్వహణ, తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు సౌండు సిస్టమ్ & ఎలక్ట్రికల్ నిర్వహణ మరియు మెయిన్ ఆఫీసు జనరేటర్ రూమ్ నిర్వహణ నిమిత్తం 9 మంది కాంట్రాక్టు స్కిల్డ్ ఎలక్ట్రీషియన్స్ వినియోగించుట జరుగుచున్నది. ప్రస్తుతం టెండర్ కాల పరిమితి ది.31-3-2016తో ముగియుచున్నది. వీరిని కొనసాగించుటకు ది.1-4-2016 నుండి ది.31-3-2017 వరకు అనగా ఒక సంవత్సర కాలమునకు వేతనము ఈ క్రింది విధముగా చెల్లించుటకు SSR-2015-16 ప్రకారం అంచనాలు రూపొందించడమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | పీరియడ్ మరియు రోజులు | దినమునకు నిర్ణయించబడిన వేతనం | మొత్తం |
|---|---|---|---|---|
| 1 | కాంట్రాక్టు స్కిల్డ్ ఎలక్ట్రీషియన్స్ | ది.1-4-2016 నుండి 31-3-2017 వరకు 3285 రోజులు (9x365=3285) | 480 ( 3285 x 480 ) | 15,76,800-00 |
| | | | EPF Share 13.61% | 2,10,660-00 |
| | | | ESI Share 4.75% | 74,898-00 |
| | | | ప్రొవిజన్ | 17,642-00 |
| | | | మొత్తం = | **రూ.18,80,000-00** |
| (అక్షరాలా పద్దెనిమిది లక్షల ఎనభై వేలు మాత్రమే) | | | | |

కావున పైన పేర్కొనబడిన విధంగా ది.1-4-2016 నుండి ది.31-3-2017 వరకు 9 మంది కాంట్రాక్టు స్కిల్డ్ ఎలక్ట్రీషియన్స్ వేతనాల కొరకు అంచనాలు తయారుచేయగా షుమారు రూ.18.80 లక్షలు వ్యయం అగును. ఈ మొత్తమును నగరపాలక సంస్థ సాధారణ బడ్జెట్ 2016-17 కాంట్రాక్టు లేబరు పద్దు నుండి పొందుటకు, టెండర్లు పిలిచి వినియోగించుటకు ఆమోదం కొరకు స్థాయీ సంఘం వారి ముందుంచడమైనది.
(Rc.E3-115634/2016)

18/18 - సర్కిల్-2 పరిధిలో ఎ.ఇ.-3 (Ele) డ్రైనేజి పంపింగ్‌స్టేషన్‌లు, B.R.T.S, Fire Prevention Wing, సివిల్ వర్క్ ఇన్‌స్పెక్టర్ సర్వీసుల నిర్వహణ కొరకు స్థాయీ సంఘము వారు మంజూరు చేసిన కాలము ది.31.03.2016 తో ముగిసినది కనుక అధికారుల సూచన మేరకు ఏప్రియల్, 2016 నుండి మార్చి 2017 వరకు అంచనా తయారుచేసి ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందు ఉంచడమైనది.

సర్కిల్-2 పరిధిలో క్రొత్తగా అనేక మంచినీటి రిజర్వాయర్లు పైపు లైన్లు, భూగర్భ మురుగునీటి పారుదల పైపు లైన్లు మరియు డ్రైనేజి పంపింగ్‌స్టేషన్లు ఏర్పాటు చేయడమైనది. ఈ రిజర్వాయర్ల నందు గల బూస్టర్లు మరియు డ్రైనేజి పంపింగ్ స్టేషన్లు నిర్వహణ కొరకు సిబ్బంది కావలసియున్నది. కావున సర్కిల్-2 పరిధిలోని డ్రైనేజి పంపింగ్ స్టేషన్లు, సివిల్ వర్కు ఇన్‌స్పెక్టరు మరియు ఫైర్ సెక్షన్ నిర్వహణ కొరకు ఈ క్రింది విధముగా కాంట్రాక్ట్ వర్కర్ల సేవలు అవసరమై ఉన్నది.

| క్రమ సంఖ్య | పని వివరము | కాంట్రాక్ట్ లేబర్ సంఖ్య | రోజులు / నెలలు | రేటు | సంవత్సరమునకు మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | డిప్లమో | 3 | 366 | 600.00 | 658800.00 |
| 2 | స్కిల్డ్ | 5 | 366 | 480.00 | 878400.00 |
| 3 | అన్ స్కిల్డ్ | 20 | 12 | 11000.00 | 2640000.00 |
| **మొత్తము** | | **28** | | | **4177200.00** |
| ఇ.యస్.ఐ. నిమిత్తము @ 4.75% | | | | | 198417.00 |
| ఇ.పి.ఎఫ్. నిమిత్తము @ 13.61% | | | | | 568516.92 |
| లేబర్ సెస్ @ 1% | | | | | 41772.00 |
| **మొత్తము** | | | | | **4985905.92** |

12 నెలలకు కావలసిన మొత్తము రూ.**49,85,905.92**పై. లేక రూ.49.86 లక్షలు

సర్కిల్ - 2 పరిధిలో ఎ.ఇ.-3 (Ele) డ్రైనేజి పంపింగ్ స్టేషన్లు నిర్వహణ కొరకు 20 నెం.ల మజ్దూర్లు మరియు 6 నెం. స్కిల్డ్, మరియు 2 నెం. డిప్లమో కాంట్రాక్టు వర్కర్ల సేవలు వినియోగించుటకు గాను వారి వేతనములు ఏప్రియల్ 2016 నుండి మార్చి 2017 వరకు 12 నెలలకు షుమారు రూ.49.86 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వహణకు అగు వ్యయము రూ.49.86 లక్షలు మంజూరు చేయుటకు మరియు కార్మికులకు నిర్ణయించబడిన కనీస వేతనం అమలు చేయునట్లు ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్‌సి.ఇ11-117330 / 2016)

19/19- సర్కిల్-2 పరిధిలో ఎ.ఇ.-3 నీటి సరఫరా, సర్వీసుల, నిర్వహణ కొరకు స్థాయీ సంఘము వారు మంజూరు చేసిన కాలము ది.31.03.2016 తో ముగిసినది. కనుక అధికారుల సూచన మేరకు ఏప్రియల్, 2016 నుండి మార్చి, 2017 వరకు అంచనా తయారుచేసి ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందు ఉంచడమైనది.

సర్కిల్-2 పరిధిలో క్రొత్తగా అనేక మంచినీటి రిజర్వాయర్లు పైపులైన్లు ఏర్పాటు చేయడమైనది. ఈ రిజర్వాయర్ల నందు 3 షిఫ్టులలో సిబ్బందిని నియమించుటకు మరియు పైపులు రిపేరు చేయుటకు సిబ్బంది కావలసియున్నది. కావున సర్కిల్-2 పరిధిలోని మంచినీటి సరఫరా నిర్వహణ కొరకు ఈక్రింది విధముగా కాంట్రాక్ట్ వర్కర్ల సేవలు అవసరమై ఉన్నది.

| క్రమ సంఖ్య | పని వివరము | కాంట్రాక్ట్ లేబర్ సంఖ్య | రోజులు / నెలలు | రేటు | సంవత్సరమునకు మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | స్కిల్డ్ | 1 | 366 | 480.00 | 175680.00 |
| 2 | డిప్లమో | 1 | 366 | 600.00 | 219600.00 |
| 3 | అన్ స్కిల్డ్ | 28 | 12 | 11000.00 | 3696000.00 |
| **మొత్తము** | | **30** | | | **4091280.00** |
| ఇ.యస్.ఐ. నిమిత్తము @ 4.75% | | | | | 194335.80 |
| ఇ.పి.ఎఫ్. నిమిత్తము @ 13.61% | | | | | 556823.21 |
| లేబర్ సెస్ @ 1% | | | | | 40912.80 |
| **మొత్తము** | | | | | **4883351.81** |

12 నెలలకు కావలసిన మొత్తము రూ. **48,83,351.81పై.** లేక రూ. 48.83 లక్షలు.

సర్కిల్ - 2 పరిధిలో ఎ.ఇ.-3 నీటి సరఫరా నిర్వహణ కొరకు 28 నెం.ల మజ్దూర్లు, 1 నెం. స్కిల్డ్ మరియు 1 నెం. డిప్లమో కాంట్రాక్టు వర్కర్ల సేవలు వినియోగించుటకు గాను వారి వేతనములు ఏప్రియల్ 2016 నుండి మార్చి 2017 వరకు 12 నెలలకు షుమారు రూ.48.83 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వహణకు అగు వ్యయము రూ.48.83 లక్షలు మంజూరు చేయుటకు మరియు కార్మికులకు నిర్ణయించబడిన కనీస వేతనం అమలు చేయునట్లు ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్‌సి.ఇ11-105751 / 2016)

20/20 - సర్కిల్-2 పరిధిలో ఎ.ఇ.-4 నీటిసరఫరా, నిర్వహణ కొరకు స్థాయీ సంఘము వారు మంజూరు చేసిన కాలము ది.31.03.2016 తో ముగిసినది. కనుక అధికారుల సూచన మేరకు ఏప్రియల్ 2016 నుండి మార్చి 2017 వరకు అంచనా తయారుచేసి ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందు ఉంచడమైనది.

సర్కిల్-2 పరిధిలో క్రొత్తగా అనేక మంచినీటి రిజర్వాయర్లు పైపులైన్లు ఏర్పాటు చేయడమైనది. ఈ రిజర్వాయర్ల నందు 3 షిఫ్టులలో సిబ్బందిని నియమించుటకు మరియు పైపులు రిపేరు చేయుటకు సిబ్బంది కావలసియున్నది. కావున సర్కిల్-2 పరిధిలోని మంచినీటి సరఫరా నిర్వహణ కొరకుఈక్రింది విధముగా కాంట్రాక్ట్ వర్కర్ల సేవలు అవసరమై ఉన్నది.

| క్రమ సంఖ్య | పని వివరము | కాంట్రాక్ట్ లేబర్ సంఖ్య | రోజులు / నెలలు | రేటు | సంవత్సరమునకు మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | డిప్లొమా | 1 | 366 | 600.00 | 219600.00 |
| 2 | అన్ స్కిల్డ్ | 29 | 366 | 11000.00 | 3828000.00 |
| మొత్తము | | 30 | | | **4047600.00** |
| ఇ.యస్.ఐ. నిమిత్తము @ 4.75% | | | | | 192261.00 |
| ఇ.పి.ఎఫ్. నిమిత్తము @ 13.61% | | | | | 550878.36 |
| లేబర్ సెస్ @ 1% | | | | | 40476.00 |
| మొత్తము | | | | | **4831215.36** |

12 నెలలకు కావలసిన మొత్తము రూ. **48,31,215.36**పై. లేక రూ. 48.31 లక్షలు.

సర్కిల్ - 2 పరిధిలో ఎ.ఇ.-4 నీటి సరఫరా నిర్వహణ కొరకు 30 నెం.ల మజ్దూర్లు, 1 నెం. డిప్లమో, కాంట్రాక్టు వర్కర్ల సేవలు వినియోగించుటకు గాను వారి వేతనములు ఏప్రియల్ 2016 నుండి మార్చి 2017 వరకు 12 నెలలకు షుమారు రూ.48.31 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వహణకు అగు వ్యయము రూ.48.31 లక్షలు మంజూరు చేయుటకు మరియు కార్మికులకు నిర్ణయించబడిన కనీస వేతనం అమలు చేయునట్లు ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్‌సి.ఇ11-117326 / 2016)

21/21- సర్కిల్-2 పరిధిలో అజిత్‌సింగ్‌నగర్ నందు నిర్మితమైన 40MLD సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్వహణ కొరకు స్థాయీ సంఘము వారు మంజూరు చేసిన కాలము ది.31.03.2016 తో ముగిసినది. కనుక అధికారుల సూచన మేరకు ఏప్రియల్ 2016 నుండి మార్చి 2017 వరకు అంచనా తయారుచేసి ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందు ఉంచడమైనది.

| క్రమ సంఖ్య | పని వివరము | కాంట్రాక్ట్ లేబర్ సంఖ్య | రోజులు / నెలలు | రేటు | సంవత్సరమునకు మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | ఎలక్ట్రీషియన్ (ఐ.టి.ఐ.స్కిల్డ్) | 3 | 366 | 480.00 | 527040.00 |
| 2 | ఆపరేటర్స్ (ఐ.టి.ఐ.స్కిల్డ్) | 3 | 366 | 480.00 | 527040.00 |
| 3 | కెమిస్ట్ (స్కిల్డ్) | 1 | 366 | 480.00 | 175680.00 |
| 4 | మజ్దూర్ (అన్ స్కిల్డ్) | 8 | 12 | 11000.00 | 1056000.00 |
| 5 | వాచ్‌మెన్ (అన్ స్కిల్డ్) | 3 | 12 | 11000.00 | 396000.00 |
| మొత్తము | | 18 | | | **2681760.00** |
| ఇ.యస్.ఐ. నిమిత్తము @ 4.75% | | | | | 127383.60 |
| ఇ.పి.ఎఫ్. నిమిత్తము @ 13.61% | | | | | 364987.54 |
| లేబర్ సెస్ @ 1% | | | | | 26817.60 |
| మొత్తము | | | | | **3200948.74** |

ఒక సంవత్సరము వరకు కావలసిన మొత్తము రూ. **32,00,948.74**పై. లేక రూ. 32.01 లక్షలు.

కావున సింగ్‌నగర్ 40 MLD STP నిర్వహణ కొరకు ది.01.04.16 నుండి ది.31.03.17 వరకు అనగా ఒక సంవత్సరమునకు షుమారు రూ.32.01 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వహణకు అగు వ్యయము రూ.32.01 లక్షలు ఆమోదం కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచడమైనది.

(ఆర్‌సి.ఇ11-117331 / 2016)

22/22- సర్కిల్-2 పరిధిలో ఎ.ఇ.-3 భూగర్భ మురుగు నీటి పారుదల సర్వీసుల నిర్వహణ కొరకు స్థాయీ సంఘము వారు మంజూరు చేసిన కాలము ది.31.03.2016 తో ముగిసినది. కనుక అధికారుల సూచన మేరకు ఏప్రియల్, 2016 నుండి మార్చి, 2017 వరకు అంచనా తయారుచేసి ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందు ఉంచడమైనది.

సర్కిల్-2 పరిధిలో క్రొత్తగా అనేక భూగర్భ మురుగునీటి పారుదల సర్వీసులు ఏర్పాటు చేయడమైనది. రిపేరు చేయుటకు సిబ్బంది కావలసియున్నది. కావున సర్కిల్-2 పరిధిలోని భూగర్భ మురుగునీటి పారుదల నిర్వహణ కొరకు ఈ క్రింది విధముగా కాంట్రాక్ట్ వర్కర్ల సేవలు అవసరమై ఉన్నవి.

| క్రమ సంఖ్య | పని వివరము | కాంట్రాక్ట్ లేబర్ సంఖ్య | నెలలు | రేటు | సంవత్సరమునకు మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | అన్ స్కిల్డ్ | 29 | 12 | 11000.00 | 3828000.00 |
| | మొత్తము | 29 | | | **3828000.00** |
| | ఇ.యస్.ఐ. నిమిత్తము @ 4.75% | | | | 181830.00 |
| | ఇ.పి.ఎఫ్. నిమిత్తము @ 13.61% | | | | 520990.80 |
| | లేబర్ సెస్ @ 1% | | | | 38280.00 |
| | మొత్తము | | | | **4569100.80** |

12 నెలలకు కావలసిన మొత్తము రూ. **45,69,100.80**పై. లేక రూ. 45.69 లక్షలు.

సర్కిల్-2 పరిధిలో ఎ.ఇ.-3 భూగర్భమురుగునీటి పారుదల నిర్వహణ కొరకు 29 నెం.ల మజ్దూరు, కాంట్రాక్టు వర్కర్ల సేవలు వినియోగించుటకు గాను వారి వేతనములు ఏప్రియల్ 2016 నుండి మార్చి 2017 వరకు 12 నెలలకు షుమారు రూ.45.69 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసుల నిర్వహణకు అగు వ్యయము రూ.45.69 లక్షలు మంజూరు చేయుటకు మరియు కార్మికులకు నిర్ణయించబడిన కనీస వేతనం అమలు చేయునట్లు ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్‌సి.ఇ11- 117324 / 2016)

23/23- సర్కిల్-2 పరిధిలో ఎ.ఇ.-4 భూగర్భ మురుగు నీటి పారుదల సర్వీసుల నిర్వహణ కొరకు స్థాయీ సంఘము వారు మంజూరు చేసిన కాలము ది.31.03.2016 తో ముగిసినది. కనుక అధికారుల సూచన మేరకు ఏప్రియల్, 2016 నుండి మార్చి, 2017 వరకు అంచనా తయారుచేసి ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందు ఉంచడమైనది.

సర్కిల్-2 పరిధిలో క్రొత్తగా భూగర్భ మురుగునీటి పారుదల, పైపులైన్లు ఏర్పాటు చేయడమైనది. అనేక మంచినీటి రిజర్వాయర్లు పైపులైన్లు, ఈ రిజర్వాయర్ల నందు 3 షిఫ్టులలో సిబ్బందిని నియమించుటకు మరియు పైపులు రిపేరు చేయుటకు సిబ్బంది కావలసియున్నది. కావున సర్కిల్-2 పరిధిలోని భూగర్భ మురుగునీటి పారుదల మరియు మంచినీటి సరఫరా నిర్వహణ కొరకు ఈక్రింది విధముగా కాంట్రాక్ట్ వర్కర్ల సేవలు అవసరమై ఉన్నది.

| క్రమ సంఖ్య | పని వివరము | కాంట్రాక్ట్ లేబర్ సంఖ్య | నెలలు | రేటు | సంవత్సరమునకు మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | అన్ స్కిల్డ్ | 31 | 12 | 11000.00 | 4092000.00 |
| | మొత్తము | 31 | | | **4092000.00** |
| | ఇ.యస్.ఐ. నిమిత్తము @ 4.75% | | | | 194370.00 |
| | ఇ.పి.ఎఫ్. నిమిత్తము @ 13.61% | | | | 556921.20 |
| | లేబర్ సెస్ @ 1% | | | | 40920.00 |
| | మొత్తము | | | | **4884211.20** |

12 నెలలకు కావలసిన మొత్తము రూ. **48,84,211.20**పై. లేక రూ. 48.84 లక్షలు.

సర్కిల్ - 2 పరిధిలో ఎ.ఇ.-4 భూగర్భ మురుగునీటి పారుదల, నీటి సరఫరా, నిర్వహణ కొరకు 31 నెం.ల మజ్దూర్లు, కాంట్రాక్టు వర్కర్ల సేవలు వినియోగించుటకు గాను వారి వేతనములు ఏప్రియల్ 2016 నుండి మార్చి 2017 వరకు 12 నెలలకు సుమారు రూ.48.84 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వహణకు అగు వ్యయము రూ.48.84 లక్షలు మంజూరు చేయుటకు మరియు కార్మికులకు నిర్ణయించబడిన కనీస వేతనం అమలు చేయునట్లు ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్‌సి.ఇ11-117328 / 2016)

24/24 - సర్కిల్-2 పరిధిలో ఎ.ఇ.-4 మంచినీటి సరఫరా మరియు సివిల్ వర్క్సు ఇన్‌స్పెక్టర్ల సర్వీసుల నిర్వహణ కొరకు స్థాయీ సంఘము వారు మంజూరు చేసిన కాలము ది.31.03.2016 తో ముగిసినది. కనుక అధికారుల సూచన మేరకు ఏప్రియల్, 2016 నుండి మార్చి, 2017 వరకు అంచనా తయారుచేసి ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందు ఉంచడమైనది.

సర్కిల్-2 పరిధిలో క్రొత్తగా భూగర్భ మురుగునీటి పారుదల పైపు లైన్లు ఏర్పాటు చేయడమైనది. అనేక మంచినీటి రిజర్వాయర్లు పైపులైన్లు, ఈ రిజర్వాయర్ల నందు 3 షిఫ్టులలో సిబ్బందిని నియమించుటకు మరియు పైపులు రిపేరు చేయుటకు సిబ్బంది కావలసియున్నది. కావున సర్కిల్-2 పరిధిలోని మంచినీటి సరఫరా మరియు సివిల్ వర్క్సు ఇన్‌స్పెక్టర్ల సర్వీసుల నిర్వహణ కొరకు ఈ క్రింది విధముగా కాంట్రాక్ట్ వర్కర్ల సేవలు అవసరమై ఉన్నది.

| క్రమ సంఖ్య | పని వివరము | కాంట్రాక్ట్ లేబర్ సంఖ్య | నెలలు | రేటు | సంవత్సరమునకు మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | అన్ స్కిల్డ్ | 14 | 12 | 11,000.00 | 1848000.00 |
| | **మొత్తము** | **14** | | | **1848000.00** |
| | ఇ.యస్.ఐ. నిమిత్తము @ 4.75% | | | | 87780.00 |
| | ఇ.పి.ఎఫ్. నిమిత్తము @ 13.61% | | | | 251512.80 |
| | లేబర్ సెస్ @ 1% | | | | 18480.00 |
| | **మొత్తము** | | | | **2205772.80** |

12 నెలలకు కావలసిన మొత్తము రూ. **22,05,772.80**పై. లేక రూ. 22.06 లక్షలు.

సర్కిల్ - 2 పరిధిలో ఎ.ఇ.-4 భూగర్భమురుగునీటి పారుదల, నీటి సరఫరా, నిర్వహణ కొరకు 14 నెం.ల మజ్దూర్లు, కాంట్రాక్టు వర్కర్ల సేవలు వినియోగించుటకు గాను వారి వేతనములు ఏప్రియల్, 2016 నుండి మార్చి, 2017 వరకు 12 నెలలకు షుమారు రూ.22.06 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వహణకు అగు వ్యయము రూ.22.06 లక్షలు మంజూరు చేయుటకు మరియు కార్మికులకు నిర్ణయించబడిన కనీస వేతనం అమలు చేయునట్లు ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఇ11-117329 / 2016)

25/25- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్ -3 పరిధిలోని నీటి సరఫరా విభాగము నందు 4వ తరగతి ఉద్యోగుల రిటైర్మెంటు కారణంగాను, వాచ్‌మెన్ల కొరత మరియు నీటి సరఫరా ట్యాంకుల నిర్వహణ నిమిత్తము 31 మంది వాచ్‌మెన్లను కాంట్రాక్టు పద్ధతిపై నియమించుకొనవలసిన అవసరమున్నది.

ప్రస్తుత కాంట్రాక్టరు యొక్క కాంట్రాక్టు కాలపరిమితి ది.31-03-2016తో ముగియు చున్నందున మరియొక సంవత్సరముపాటు అనగా ది.01-04-2016 నుండి ది.31-03-2017 వరకు 31 మంది వర్కర్లను ఇటీవల ప్రభుత్వము వారు జారీ చేసిన G.O.Ms.No.224, dt.13-10-2015 ఉత్తర్వులకు లోబడి కాంట్రాక్టు పద్ధతిపై మనిషి ఒక్కొంటికి రూ.11,000/-లు చొప్పున E.S.I 4.75% మరియు E.P.F.13.61% ఎంప్లాయిస్ వాటా మరియు లేబర్ సెస్ 1% తో కలిపి 31 మందికి గాను రూ.49,00,000/-లతో అంచనాలు తయారు చేయడమైనది.

ఎంప్లాయీ వాటాగా చెల్లించవలసిన E.S.I 1.75%, E.P.F.12.00% మరియు ఇన్‌కంటాక్సును కాంట్రాక్టర్ భరించవలసి యుండును.

కావున ది. ది.01-04-2016 నుండి ది.31-03-2017 వరకు సర్కిల్-3 ఇంజనీరింగ్ సెక్షన్ నీటి సరఫరా విభాగము నందు పని చేయుటకు 31 మందిని మనిషి ఒక్కింటికి నెలకు రూ.11,000/-లు చొప్పున రూ.49,00,000/-ల వ్యయముతో టెండర్లు ఆహ్వానించుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(Rc.EE.-III / 117859 / 2016)

26/26 - విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్ -3 పరిధిలోని అసిస్టెంట్ ఇంజనీర్ -5 (యు.జి.డి) విభాగము నందు 4వ తరగతి ఉద్యోగుల రిటైర్మెంటు కారణంగాను, మరియు కొత్తగా వేయబడిన భూగర్భ మురుగునీటి పారుదల లైన్లు నిర్వహణ నిమిత్తం 25 మంది ఉద్యోగులను కాంట్రాక్టు పద్ధతిపై నియమించుకొనవలసిన అవసరమున్నది.

ప్రస్తుత కాంట్రాక్టరు యొక్క కాంట్రాక్టు కాలపరిమితి ది.31-03-2016 తో ముగియు చున్నందున మరియొక సంవత్సరము పాటు అనగా ది.01-04-2016 నుండి ది. 31-03-2017 వరకు 25 మంది వర్కర్లను ఇటీవల ప్రభుత్వము వారు జారీ చేసిన G.O.Ms.No.224, dt.13-10-2015 ఉత్తర్వులకు లోబడి కాంట్రాక్టు పద్ధతిపై మనిషి ఒక్కింటికి రూ.11,000/-లు చొప్పున E.S.I 4.75% మరియు E.P.F.13.61% ఎంప్లాయిస్ వాటా మరియు లేబర్ సెస్ 1% తో కలిపి 25 మందికి గాను రూ.40,00,000/-లతో అంచనాలు తయారు చేయడమైనది.

ఎంప్లాయీ వాటాగా చెల్లించవలసిన E.S.I 1.75%, E.P.F.12.00% మరియు ఇన్‌కంటాక్సును కాంట్రాక్టర్ భరించవలసి యుండును.

కావున ది. ది.01-04-2016 నుండి ది. 31-03-2017 వరకు సర్కిల్-3 ఇంజనీరింగ్ సెక్షన్ అసిస్టెంటు ఇంజనీర్-5 భూగర్భ మురుగు నీటిపారుదల విభాగము నందు పని చేయుటకు 25 మందిని మనిషి ఒక్కింటికి నెలకు రూ.11,000/-లు చొప్పున రూ.40,00,000/-ల వ్యయముతో టెండర్లు ఆహ్వానించుటకు గాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(Rc.EE.-III / 117860 / 2016)

27/27- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్ -3 పరిధిలోని అసిస్టెంటు ఇంజనీర్-5 నీటి సరఫరా విభాగము నందు 4వ తరగతి ఉద్యోగుల రిటైర్మెంటు కారణంగాను, మరియు కొత్తగా వేయబడిన నీటి సరఫరా లైన్లు నిర్వహణ నిమిత్తం 31 మంది ఉద్యోగులను కాంట్రాక్టు పద్ధతిపై నియమించు కొనవలసిన అవసరమున్నది.

ప్రస్తుత కాంట్రాక్టరు యొక్క కాంట్రాక్టు కాలపరిమితి ది.31-03-2016 తో ముగియు చున్నందున మరియొక సంవత్సరము పాటు అనగా ది.01-04-2016 నుండి ది. 31-03-2017 వరకు 31 మంది వర్కర్లను ఇటీవల ప్రభుత్వము వారు జారీ చేసిన G.O.Ms.No.224, dt.13-10-2015 ఉత్తర్వులకు లోబడి కాంట్రాక్టు పద్ధతిపై మనిషి ఒక్కింటికి రూ.11,000/-లు చొప్పున E.S.I 4.75% మరియు E.P.F.13.61% ఎంప్లాయిస్ వాటా మరియు లేబర్ సెస్ 1% తో కలిపి 31 మందికి గాను రూ.49,00,000/-లతో అంచనాలు తయారు చేయడమైనది.

ఎంప్లాయీ వాటాగా చెల్లించవలసిన E.S.I 1.75%, E.P.F.12.00% మరియు ఇన్‌కంటాక్సును కాంట్రాక్టర్ భరించవలసి యుండును.

కావున ది. ది.01-04-2016 నుండి ది. 31-03-2017 వరకు సర్కిల్-3 ఇంజనీరింగ్ సెక్షన్ అసిస్టెంటు ఇంజనీర్-5 నీటి సరఫరా విభాగము నందు పని చేయుటకు 31 మందిని మనిషి ఒక్కింటికి నెలకు రూ.11,000/-లు చొప్పున రూ.49,00,000/-ల వ్యయముతో టెండర్లు ఆహ్వానించుటకు గాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(Rc.EE.-III / 117863 / 2016)

28/28 - విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్ -3 పరిధిలోని అసిస్టెంట్ ఇంజనీర్ -6 (యు.జి.డి) విభాగము నందు 4వ తరగతి ఉద్యోగుల రిటైర్మెంటు కారణంగాను, మరియు కొత్తగా వేయబడిన భూగర్భ మురుగునీటి పారుదల లైన్లు నిర్వహణ నిమిత్తం 25 మంది ఉద్యోగులను కాంట్రాక్టు పద్ధతిపై నియమించుకొనవలసిన అవసరమున్నది.

ప్రస్థుత కాంట్రాక్టరు యొక్క కాంట్రాక్టు కాలపరిమితి ది.31-03-2016 తో ముగియు చున్నందున మరియొక సంవత్సరము పాటు అనగా ది.01-04-2016 నుండి ది. 31-03-2017 వరకు 25 మంది వర్కర్లను ఇటీవల ప్రభుత్వము వారు జారీ చేసిన G.O.Ms.No.224, dt.13-10-2015 ఉత్తర్వులకు లోబడి కాంట్రాక్టు పద్దతిపై మనిషి ఒక్కంటికి రూ.11,000/-లు చొప్పున E.S.I 4.75% మరియు E.P.F.13.61% ఎంప్లాయిస్ వాటా మరియు లేబర్ సెస్ 1% తో కలిపి 25 మందికి గాను రూ. 40,00,000/- లతో అంచనాలు తయారు చేయడమైనది.

ఎంప్లాయీ వాటాగా చెల్లించవలసిన E.S.I 1.75%, E.P.F.12.00% మరియు ఇన్‌కంటాక్సు కాంట్రాక్టర్ భరించవలసి యుండును.

కావున ది.01-04-2016 నుండి ది.31-03-2017 వరకు సర్కిల్-3 ఇంజనీరింగ్ సెక్షన్ అసిస్టెంటు ఇంజనీర్-6 భూగర్భ మురుగు నీటిపారుదల విభాగము నందు పని చేయుటకు 25 మందిని మనిషి ఒక్కంటికి నెలకు రూ.11,000/-లు చొప్పున రూ. 40,00,000/- ల వ్యయముతో టెండర్లు ఆహ్వానించుటకు గాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.EE.-III / 117866 / 2016)

29/29 - విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3 పరిధిలోని అసిస్టెంట్ ఇంజనీర్-6 నీటి సరఫరా విభాగము నందు 4వ తరగతి ఉద్యోగుల రిటైర్మెంటు కారణంగాను మరియు కొత్తగా వేయబడిన నీటి సరఫరా లైన్లు నిర్వహణ నిమిత్తం 31 మంది ఉద్యోగులను కాంట్రాక్టు పద్దతిపై నియమించుకొనవలసిన అవసరమున్నది.

ప్రస్థుత కాంట్రాక్టరు యొక్క కాంట్రాక్టు కాల పరిమితి ది.31-03-2016తో ముగియు చున్నందున మరియొక సంవత్సరము పాటు అనగా ది.01-04-2016 నుండి ది. 31-03-2017 వరకు 31 మంది వర్కర్లను ఇటీవల ప్రభుత్వము వారు జారీ చేసిన G.O.Ms.No.224, dt.13-10-2015 ఉత్తర్వులకు లోబడి కాంట్రాక్టు పద్దతిపై మనిషి ఒక్కంటికి రూ.11,000/-లు చొప్పున E.S.I 4.75% మరియు E.P.F.13.61% ఎంప్లాయిస్ వాటా మరియు లేబర్ సెస్ 1% తో కలిపి 31 మందికి గాను రూ.49,00,000/-లతో అంచనాలు తయారు చేయడమైనది.

ఎంప్లాయీ వాటాగా చెల్లించవలసిన E.S.I 1.75%, E.P.F.12.00% మరియు ఇన్‌కంటాక్సును కాంట్రాక్టర్ భరించవలసి యుండును.

కావున ది.01-04-2016 నుండి ది. 31-03-2017 వరకు సర్కిల్-3 ఇంజనీరింగ్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్-6 నీటి సరఫరా విభాగము నందు పని చేయుటకు 31 మందిని మనిషి ఒక్కంటికి నెలకు రూ.11,000/-లు చొప్పున రూ.49,00,000/-ల వ్యయముతో టెండర్లు ఆహ్వానించుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.EE-III / 117861 / 2016)

30/30 - విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్ -3 పరిధిలోని నీటి సరఫరా విభాగము నందు పంపింగ్ బూస్టర్ల నిర్వహణ నిమిత్తం 30 మంది ఉద్యోగులను కాంట్రాక్టు పద్దతిపై నియమించు కొనవలసిన అవసరమున్నది.

ప్రస్తుత కాంట్రాక్టరు యొక్క కాంట్రాక్టు కాలపరిమితి ది.31-03-2016 తో ముగియు చున్నందున మరియొక సంవత్సరము పాటు అనగా ది.01-04-2016 నుండి ది. 31-03-2017 వరకు 30 మంది వర్కర్లను ఇటీవల ప్రభుత్వము వారు జారీ చేసిన G.O.Ms.No.224, dt.13-10-2015 ఉత్తర్వులకు లోబడి కాంట్రాక్టు పద్దతిపై మనిషి ఒక్కంటికి రూ.11,000/-లు చొప్పున E.S.I 4.75% మరియు E.P.F.13.61% ఎంప్లాయిస్ వాటా మరియు లేబర్ సెస్ 1% తో కలిపి 30 మందికి గాను రూ. 48,00,000/- లతో అంచనాలు తయారు చేయడమైనది.

ఎంప్లాయీ వాటాగా చెల్లించవలసిన E.S.I 1.75%, E.P.F.12.00% మరియు ఇన్‌కంటాక్సును కాంట్రాక్టర్ భరించవలసి యుండును.

కావున ది. ది.01-04-2016 నుండి ది. 31-03-2017 వరకు సర్కిల్-3 ఇంజనీరింగ్ సెక్షన్ నీటి సరఫరా విభాగము నందు పంపింగ్ బూస్టర్ల నిర్వహణకై పని చేయుటకు 30 మందిని

మనిషి ఒక్కింటికి నెలకు రూ.11,000/-లు చొప్పున రూ.48,00,000/- ల వ్యయముతో టెండర్లు ఆహ్వానించుటకు గాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(Rc.EE-III / 117862 / 2016)

31/31 - విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్ -3 పరిధిలోని డ్రైనేజి పంపింగ్ స్టేషన్ల నిర్వహాణ మరియు అందలి మోటర్ల నిర్వహాణ నిమిత్తం 15 మంది ఉద్యోగులను కాంట్రాక్టు పద్ధతిపై నియమించు కొనవలసిన అవసరమున్నది.

ప్రస్థుత కాంట్రాక్టరు యొక్క కాంట్రాక్టు కాలపరిమితి ది.31-03-2016 తో ముగియు చున్నందున మరియొక సంవత్సరము పాటు అనగా ది.01-04-2016 నుండి ది. 31-03-2017 వరకు 15 మంది వర్కర్లను ఇటీవల ప్రభుత్వము వారు జారీ చేసిన G.O.Ms.No.224, dt.13-10-2015 ఉత్తర్వులకు లోబడి కాంట్రాక్టు పద్ధతిపై మనిషి ఒక్కింటికి రూ.11,000/-లు చొప్పున E.S.I 4.75% మరియు E.P.F.13.61% ఎంప్లాయిస్ వాటా మరియు లేబర్ సెస్ 1% తో కలిపి 15 మందికిగాను రూ. 24,00,000/- లతో అంచనాలు తయారు చేయడమైనది.

ఎంప్లాయీ వాటాగా చెల్లించవలసిన E.S.I 1.75%, E.P.F.12.00% మరియు ఇన్‌కంటాక్సును కాంట్రాక్టర్ భరించవలసి యుండును.

కావున ది. ది.01-04-2016 నుండి ది.31-03-2017 వరకు సర్కిల్-3 ఇంజనీరింగ్ సెక్షన్ డ్రైనేజి పంపింగ్ స్టేషన్ల విభాగము నందు పని చేయుటకు 15 మందిని మనిషి ఒక్కింటికి నెలకు రూ.11,000/-లు చొప్పున రూ.24,00,000/- ల వ్యయముతో టెండర్లు ఆహ్వానించుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(Rc.EE-III / 117864 / 2016)

32/32 - విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్ -3 పరిధిలోని నీటి సరఫరా విభాగము నందు పంపింగ్ బూస్టర్ల నిర్వహాణ నిమిత్తము మరియు సూయజ్ పంపింగ్ స్టేషన్ల మోటార్ల నిర్వహాణ నిమిత్తం 20 మంది స్కిల్డు ఉద్యోగులను కాంట్రాక్టు పద్ధతిపై నియమించు కొనవలసిన అవసరమున్నది.

ప్రస్థుత కాంట్రాక్టరు యొక్క కాంట్రాక్టు కాలపరిమితి ది.31-03-2016 తో ముగియు చున్నందున మరియొక సంవత్సరము పాటు అనగా ది.01-04-2016 నుండి ది. 31-03-2017 వరకు 20 మంది స్కిల్డు వర్కర్లను కమీషనరు గారిచే ఆమోదించబడిన ధర మనిషి ఒక్కింటికి రోజుకు రూ.480/-లు చొప్పున E.S.I 4.75% మరియు E.P.F.13.61% ఎంప్లాయిస్ వాటా మరియు లేబర్ సెస్ 1% తో కలిపి 20 మందికి గాను రూ. 42,00,000/- లతో అంచనాలు తయారు చేయడమైనది.

ఎంప్లాయీ వాటాగా చెల్లించవలసిన E.S.I 1.75%, E.P.F.12.00% మరియు ఇన్‌కంటాక్సును కాంట్రాక్టర్ భరించవలసి యుండును.

కావున ది. ది.01-04-2016 నుండి ది. 31-03-2017 వరకు సర్కిల్-3 ఇంజనీరింగ్ సెక్షన్ నీటి సరఫరా విభాగము నందు పంపింగ్ బూస్టర్ల నిర్వహాణ నిమిత్తము మరియు సూయజ్ పంపింగ్ స్టేషన్ల మోటార్ల నిర్వహాణ నిమిత్తం పని చేయుటకు 20 మందిని మనిషి ఒక్కింటికి రోజుకు రూ.480/-లు చొప్పున రూ.42,00,000/- ల వ్యయముతో టెండర్లు ఆహ్వానించుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(Rc.EE-III / 117867 / 2016)

33/33 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని సూయజ్ ట్రీట్‌మెంటు ప్లాంట్ల నిర్వహాణకు గాను 9 మంది అన్-స్కిల్డు మరియు 8 మంది స్కిల్డు వర్కర్లను కాంట్రాక్టు పద్ధతిపై నియమించుకొనవలసి యున్నది.

ఇటీవల ప్రభుత్వము ఉత్తర్వులు G.O.Ms.No.224, dt.13-10-2015 ననుసరించి 9 మంది అన్‌స్కిల్డు వర్కర్లను మనిషి ఒక్కరికి నెలకు రూ.11,000/-లు చొప్పున మొత్తము రూ.14,20,000/-లతోను, 8 మంది స్కిల్డు వర్కర్లను కమీషనరు గారిచే ఆమోదించబడిన రేటు మనిషి 1కి రోజుకు రూ.480/- ల చొప్పున రూ.16,80,000/- లతో అంచనాలు రూపొందించడమైనది.

E.S.I 4.75% మరియు E.P.F.13.61% ఎంప్లాయిస్ వాటా మరియు లేబర్ సెస్ 1% తో కలిపి 17 మందికి గాను రూ.31,00,000/-లతో అంచనాలు తయారు చేయడమైనది.

ఎంప్లాయీ వాటాగా చెల్లించవలసిన E.S.I 1.75%, E.P.F.12.00% మరియు ఇన్‌కంటాక్సును కాంట్రాక్టర్ భరించవలసి యుండును.

సదరు 9మంది అన్‌స్కిల్డు మరియు 8 మంది స్కిల్డు వర్కర్ల సేవలు అత్యంత ఆవశ్యకమైనందున 9మంది అన్‌స్కిల్డు వర్కర్లకు మనిషి ఒక్కొంటికి నెలకు రూ.11,000/-లు చొప్పున మొత్తము రూ.14,20,000/- మరియు 8 మంది స్కిల్డు వర్కర్లను మనిషి 1కి రోజుకు రూ.480/- ల చొప్పున రూ.16,80,000/- ల మొత్తము రూ.31,00,000/- లతో తయారు చేయబడిన అంచనాలతో టెండర్లు ఆహ్వానించుటకు గాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.
(Rc.EE-III / 117868 / 2016)

34/34 - విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-III పరిధిలో భూగర్భ డ్రైనేజి కంప్లైంట్లు ఎక్కువగా వచ్చుచున్నవి. ఈ కంప్లైంట్లు త్వరితగతిన పూర్తి చేయుటకుగాను ప్రస్తుతం విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన 2 వాహనములు మరియు అద్దె ప్రాతిపదిక పద్ధతిపై ఒక్క వాహనమును వినియోగిస్తూ, కంప్లైంట్లు త్వరితగతిన పూర్తి చేయుచున్నారు.

కావున అధికారులు ప్రస్తుతం అద్దె ప్రాతిపదిక పద్ధతిపై ఉన్న వాహనమును ఒక్క సంవత్సర కాలము పాటు వినియోగించవలసినదిగా కోరియున్నారు. కావున అధికారుల యొక్క మౌఖిక ఆదేశముల ప్రకారంగా భూగర్భ డ్రైనేజి క్లీనింగ్ మిషన్‌ను ఒక్క సంవత్సర కాలముపాటు వినియోగించుటకు రూ.30.60 లక్షలు వ్యయము అగుచున్నది.

కావున విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-III పరిధికి 1 సంవత్సర కాలముపాటు అద్దె ప్రాతిపదిక పద్ధతిపై ఒక భూగర్భ డ్రైనేజి క్లీనింగ్ మిషన్ (ఎయిర్ టెక్) ను వినియోగించుటకు మరియు వినియోగించుకున్న కాలమునకు రూ.30.60 లక్షలు Hire charges చెల్లించుటకు మరియు టెండర్లు పిలుచుటకు స్థాయీ సంఘం వారి ఆమోదం కోరుచూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.V1-109883/2016)

35/35 - విజయవాడ నగరపాలక సంస్థలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ప్రాజెక్టు డివిజన్-3 నందు కాంట్రాక్టు పద్ధతిపై నలుగురు టెక్నికల్ మరియు నాన్-టెక్నికల్ వర్కు ఇన్‌స్పెక్టర్లు చాలా సంవత్సరాల నుండి పని చేయుచున్నారు. వారి యొక్క టెండరు కాలపరిమితి ది.31-3-2016తో ముగియుచున్నది. సదరు ఈ నలుగురు వర్కు ఇన్‌స్పెక్టర్లు ప్రాజెక్ట్ డివిజన్ నందు జరుగు పనులు మరియు నిర్వహణ చేయుటకు అవసరమయి ఉన్నది. కావున ఈ నలుగురు వర్కు ఇన్‌స్పెక్టర్లను ది.1-4-2016 నుండి ది.31-3-2017 వరకు కొనసాగించుటకు SoR 2015-16 ప్రకారం అంచనాలు తయారు చేయడమైనది. అంచనా విలువ రూ.8,50,000/- వచ్చి యున్నది.

కావున ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ప్రాజెక్ట్ డివిజన్-3 నందు కాంట్రాక్టు పద్ధతిపై నలుగురు వర్కు ఇన్‌స్పెక్టర్లను ది.1-4-2016 నుండి ది.31-3-2017 వరకు కొనసాగించుటకు అగు ఖర్చు రూ.8,50,000/-లను నగరపాలక సంస్థ బడ్జెట్ 2016-17 నందు కాంట్రాక్టు లేబరు సేవల కొరకు కేటాయించిన మొత్తము నుండి ఖర్చు పెట్టుటకు అనుమతి కోరుతూ ఆమోదం కొరకు వ్రాయబడిన ఆఫీసు సూచన స్థాయీ సంఘం వారి ముందుంచడమైనది.
(EE PD-III / 117275/2016)

36/36 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 17 అర్బన్‌హెల్త్ సెంటర్లు N.G.Oల ద్వారా నడుపబడుచున్నవి. ప్రతి నెల అర్బన్‌హెల్త్ సెంటర్లలో పనిచేయుచున్న మెడికల్ ఆఫీసరు, ఎ.యన్.యం.లు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు మరియు సపోర్టింగ్ స్టాఫ్‌లకు N.G.O ల ద్వారా గౌరవ భృతి చెల్లించబడుచున్నది. సదరు సిబ్బంది తమ గౌరవ భృతి పెంపు విషయమై ది.14.12.2015 నుండి

నిరవధిక సమ్మెలోనికి వెళ్లడం జరిగినది. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమములు ప్రజలకు అందక ప్రజలు యిబ్బందులకు గురి అయినారు.

కావున సదరు ఆర్గనైజేషన్లకు ది.01.01.2016వ తేదీగల నోటీసు నందు మెడికల్ మరియు సహాయ సిబ్బందిని తక్షణమే సమ్మె విరమించి 24 గం.లోపుగా విధులలోనికి జేరునట్లు చూడవలసినదిగా లేదా వారికి బదులుగా మరియొక మెడికల్ సిబ్బంది మరియు సహాయ సిబ్బందిని ఏర్పాటుచేసి ప్రజల ఆరోగ్యానికి ఎటువంటి ఆటంకము కలుగకుండా విజయవాడ నగరపాలక సంస్థతో సహకరించవలసినదిగా విజ్ఞప్తి చేసినను వారి వైపు నుండి ఎటువంటి స్పందన లేక పోవుటవలన ది.12.01.2016న సదరు N.G.O లతో ఏర్పరచుకొన్న కాంట్రాక్టు రద్దుపరచుచూ ఉత్తర్వులు జారీచేయుట జరిగినది. ది.13.01.2016న క్రొత్త NGO ల కొరకు Expression of Interest పేపరు ప్రకటన ద్వారా పిలువడమైనది. మొత్తము 17 ఏజెన్సీల వారు దరఖాస్తులను సమర్పించినారు. ది.10.2.2016న సదరు 17 ఏజెన్సీల సమక్షములో లాటరీ పద్ధతిలో వారికి Urban Health Centers ను ఈ దిగువ చూపిన విధంగా ఎలాట్ చేయుట జరిగినది.

| S. No. | Allotted UHC | Center Name | Name of the NGO allotted in lottery |
|---|---|---|---|
| 1 | 1 | Karakatta South Community Hall | SUJANA - A Voluntary Organisation |
| 2 | 3 | Lambadipet, K.L.Rao Park Road | PEOPLES ECONOMIC AWAKENING CARE FOR ORPHAN EDUCATIONAL SOCIETY (PEACE) |
| 3 | 4 | Kothapet, Near Subrahmanyeswara Temple, Hill area | MOTHER THERESSA EDUCATIONAL SOCIETY |
| 4 | 5 | Wynchipet, Near Nizam Gate centre | DR.C.RAM CHAND - APPLE HEALTH CARE CENTRE |
| 5 | 6 | Vàmbay Colony, Near Municipal UP School | JESUS CHRIST EDUCATIONAL SOCIETY |
| 6 | 7 | Kedareswarapet, Near Ware House Road, Community Hall | HEALTH 'N' WEALTH FOUNDATION |
| 7 | 8 | Singh Nagar Bhagat Singh Park, Community Hall, | PATAMATA LIONS SERVICE TRUST- |
| 8 | 9 | Kandrika Community Hall | ROTARY CLUB VIJAYAWADA GREATER |
| 9 | 10 | Madhura Nagar Near Municipal Complex | PATAMATA LIONS SERVICE TRUST- |
| 10 | 11 | Giripuram Near Rao Circle Community Hall | Sri Vanama Koteswara Rao |
| 11 | 12 | Durgapuram, TVR High School. | M/s.Vasavi Pharma Market Complex |
| 12 | 13 | Gunadala Harizanawada, Community Hall | National Medical Association |
| 13 | 14 | Labbipet, Near Khandari | M.S.M. Educational Society |
| 14 | 15 | Darsipet, Municipal Elementary School campus | K.S.KARUNAMMA Sneha Charitable Organisation |
| 15 | 16 | Ranigarithota Community Hall | THE HOPE FOUNDATION |
| 16 | 17 | Krishnalanka Municipal Maternity Home | ROOT HEALTH FOUNDATION |
| 17 | 20 | Prakash Nagar Community Hall | RIDES - TI (RAVICHARLA INTEGRATED DEVELOPMENT AND EDUCATIONAL SOCIETY) |

సదరు సెంటరులను లాటరీ పద్ధతిలో పొందిన తరువాత NGOలకు ది.12.2.2016న అప్పగించుట జరిగినది. సదరు NGOలకు ప్రస్తుతము చెల్లించుచున్న నెలసరి నిర్వహణ చార్జీలకు అదనముగా రూ.3,000/-లు UHCలలో గల రిజిష్టర్ల నిర్వహణకు, స్టేషనరీ, మెడికల్ ఎక్విప్మెంటు మరియు అనుకోని ఖర్చులకు ఏర్పాటు చేసి సదరు ఖర్చులను ప్రతి నెల జరుగు advisary కమిటీ మీటింగు నందు ఆమోదము పొందుటకు ఏర్పాటు చేయడమైనది.

కావున సదరు అర్బన్ హెల్త్ సెంటర్లను క్రొత్తగా నియమించబడిన యన్.జి.ఓ.ల ద్వారా ది.12.2.2016 నుండి **6 నెలల (ఆరు) పాటు నిర్వహించుటకు అగు నిర్వహణ చార్జీలు రూ.36,27,000/-లు (గౌరవ భృతి రూ.33,21,000/- + కంటింజెంటు ఖర్చులు రూ.3,06,000 = రూ.36,27,000/-లు)** మంజూరు కొరకు స్టాండింగు కమిటీ వారి ఆమోదము కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F1-101694/16)

37/37- స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.6/99, తేది: 4-7-2015 ను చదవడమైనది. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని రాజీవ్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు మెస్సర్స్ శ్రీ షిర్డీ సాయి బాబా డ్వాక్వా గ్రూప్ ద్వారా 4 గురు అవుట్ సోర్సింగ్ సిబ్బంది నియమింపబడి వారి సేవలను ఆసుపత్రి నందు ఉపయోగించుకోవటం జరుగుచున్నది. వారి యొక్క ఒక సంవత్సర కాల పరిమితి అనగా ది.1-4-2015 నుండి ది.31-03-2016 వరకు, ది.31-03-2016తో ముగిసినందున వారియొక్క సేవలు అత్యవసరమైనందున, సదరు కాంట్రాక్టు కాల పరిమితిని మరియొక్క సంవత్సరముపాటు అనగా ది.01-04-2016 నుండి ది.31-03-2017 వరకు పొడిగించవలసియున్నది.

కావున, మెస్సర్స్ శ్రీ షిర్డీ సాయి బాబా కాంట్రాక్టు పిరియడ్ అనగా రాజీవ్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌నకు 4 గురు వర్కర్లు సరఫరా చేయుటకు ఒక సంవత్సరమునకు ది.01-04-2016 నుండి ది.31-03-2017 వరకు పొడిగించుటకుగాను అందులకు అగు వ్యయం రూ.5,28,000/-లు మంజూరు చేయవలసినదిగా కూడా స్థాయీ సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (Rs.11,000 x 4 x 12M = Rs.5,28,000)
(ఆర్.సి.యఫ్.1-118540/2016)

38/38- శ్రీ కె.వెంకటేశ్వర్లు, రిటైర్డు వాచ్‌మెన్, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారి భార్య శ్రీమతి కె.మంగమణి ది.18-07-2015 నుండి ది.24-07-2015 వరకు తను యం.జె.నాయుడు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా చేరి “Communited Gracture Proximal Humerus Rt.,”కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.77,607/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఏ.పి.హైదరాబాదు వారికి పంపగా వారు వారి యొక్క లేఖ L.Dis No.39040(1)/MA-A/2015, Dt.08-03-2016, నందు శ్రీ కె.వెంకటేశ్వర్లు, రిటైర్డు వాచ్‌మెన్, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.42,877/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. & F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం.యస్.నెం.105, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM&FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కావున, ది డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఏ.పి.హైదరాబాదు వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.42,877/-లను (నలభై రెండు వేల ఎనిమిది వందల డెబ్బది ఏడు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంట్‌గా శ్రీ కె. వెంకటేశ్వర్లు, రిటైర్డు వాచ్‌మెన్, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C11-149200/2015)

39/39 - శ్రీ యం.గురవయ్య, గార్డినరు ది.18-11-2015న గల అర్జీనందు తను "Acute CVA left Hemiplegiaold CVA right Hemeparesis cad treatment" వైద్యము నిమిత్తము సన్‌రైజ్ హాస్పటల్స్, విజయవాడ నందు ది.25-05-2015 నుండి ది.03-06-2015 వరకు చికిత్స చేయించుకొనినందున వైద్యము నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.1,00,063/-లు రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

